ప్రజాశక్తి
గురువారం 5 డిసెంబర్ 2024
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

# మత్స్యకారులకు ఫెంగల్ దెబ్బ

## వేట సాగక అవస్థలు



జివిఎంసి జోనల్ కార్యాలయ సమీపాన ఒడ్డుకే పరిమితమైన బోట్లు

**ప్రజాశక్తి - భీమునిపట్నం**

బంగాళా ఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుపాను మత్స్యకారులను దెబ్బకొట్టింది. గత వారం, పది రోజులుగా వేట సాగక తీర ప్రాంతంలో ఉన్న వారంతా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు పస్తులతో కాలం వెళ్లదీస్తున్నారు. తుపాను వల్ల వరుసగా సముద్రంలో కురుస్తున్న వర్షాల వల్ల చేపల వేటకు అననుకూల పరిస్థితులు నెలకొన్నాయి.

విశాఖ జిల్లా భీమునిపట్నం మండలంలోని అన్నవరం మొదలు ఇటు జివిఎంసి నాలుగో వార్డు పరిధి మంగమారి పేట వరకు సుమారు 18 కిలో మీటర్ల తీర ప్రాంతం ఉంది. సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే కాలంలో వేట సాగిస్తే పునరుత్పత్తి దెబ్బ తింటుందనే ఉద్దేశం తో ఏటా ఏప్రిల్ 14 నుంచి జూన్ 15 వరకు 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేటను కేంద్ర ప్రభుత్వం నిషేధిస్తున్న విషయం విదితమే. ఆ కాలంలో ఇబ్బందులకు గురవుతున్న మత్స్యకారులను నేడిలా తుపానులు దెబ్బకొడుతున్నాయి. వేట నిషేధం, తుపాన్లు, భారీ వర్షాలు.. ఇలా వేటకు అననుకూల పరిస్థితులు తమను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పలువురు మత్స్యకారులు వాపోతున్నారు.

### ఒడ్డునే బోట్లు

కొద్ది రోజులుగా వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. దీంతో తెప్పలు, ఇంజిను బోట్లు ఒడ్డునే లంగరు వేసి ఉన్నాయి. ఎటూ వేట లేనందున వలలకు మరమ్మతులు చేసుకునే పనిలో పలువురు మత్స్యకారులు నిమగ్నమయ్యారు. కూటమి ప్రభుత్వం ఇస్తామన్న మిగతా 2లో..

### పస్తులుంటున్నాం



వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సముద్రంలోకి వేటకు వెళ్లడం లేదు. వేట లేక పస్తులతో ఉంటున్నాం. కూటమి ప్రభుత్వం ఇస్తామన్న వేట నిషేధ భృతి నేటికీ అందలేదు.

**పిల్లి అప్పన్న, మత్స్యకారుడు, బోయి వీధి, భీమిలి**

# ల్యాండ్ పూలింగ్ అక్రమాలపై విచారణ జరపాలి

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
## సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం డిమాండ్

**ప్రజాశక్తి - అనకాపల్లి**

ల్యాండ్ పూలింగ్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు బుధవారం లేఖ రాశారు. దానిలోని వివరాలను మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలకు ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతుల నుంచి పెద్దఎత్తున భూములను సమీకరించిందని తెలిపారు. 2021-22లో జారీ చేసిన జిఒ నెంబరు 72 మేరకు రెవెన్యూ అధికారులు జగనన్న కాలనీలకు ల్యాండ్ పూలింగ్ పేరుతో అనకాపల్లి మండలంలోని 11 గ్రామాల్లో సుమారు 900 ఎకరాల భూములను రైతుల నుంచి సేకరించారన్నారు. ల్యాండ్ పూలింగ్‌కు భూములను ఇచ్చిన రైతులకు అసైన్డ్ భూమి అయితే ఎకరాకు 18 సెంట్లు, ఆక్రమిత భూమి అయితే ఎకరాకు తొమ్మిది సెంట్లు చొప్పున విఎంఆర్‌డిఎ అభివృద్ధి చేసిన ప్లాట్‌లను కేటాయిస్తామని తెలియజేసిన విషయాన్ని గుర్తుచేశారు. గత అధికార పార్టీ నాయకుల అండదండలతో కొంతమంది బినామీ పేర్లతో ల్యాండ్ పూలింగ్‌లో పెద్ద ఎత్తున అక్రమాలు పాల్పడుతున్నారని గతంలోనే సిపిఎం పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని తెలిపారు. అనకాపల్లి మండలం వేటజంగాలపాలెం, పాపయ్యపాలెం గ్రామాలకు చెందిన భూములను ల్యాండ్ పూలింగ్‌కి ఇవ్వబోమని గ్రామసభలు సందర్భంగా రైతులు, చిన్న, సన్నకారు రైతులు, కూలీలు, వృత్తిదారులు ముక్తకంఠంతో చెప్పినా కొన్ని చోట్ల యంత్రాలు పెట్టి రైతులను భయభ్రాంతులకు గురిచేసి భూముల్లో ఉన్న పంటలను నాశనం చేశారన్నారు. కొంత మంది స్వచ్ఛందంగా భూములు ఇస్తామన్న వారికి ఉడా అభివృద్ధి చేసిన ప్లాట్స్ ఇస్తామని చెప్పారన్నారు. ఆ క్రమంలో రిజిస్ట్రేషన్ చేశారు తప్ప ప్లాట్లను అభివృద్ధి చేయలేదన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన భూముల్లో వరి, జీడి, మామిడి, సపోటా, సరుగుడు, చోళ్లు, కాయగూరలు వంటి పంటలు పండించుకొని గతంలో సాగుదారులు జీవనం సాగించేవారన్నారు. వారి పంట పొలాలను నాశనం చేసి వారి జీవనాధారాన్ని పూర్తిగా నాడు దెబ్బతీశారని తెలిపారు. వారి బతుకులు చిద్రమయ్యాయన్నారు. జీవించే హక్కును కూడా తుంగలోకి తొక్కారని తెలిపారు. అదే విధంగా డి.పట్టా భూములను తక్కువ ధరకు రైతులతో అగ్రిమెంట్‌లు రాయించుకొని, ల్యాండ్ పూలింగ్ రికార్డుల్లో కొందరు తమ పేర్లను నమోదు చేయించుకున్నట్టు, భూముల రికార్డులు ట్యాంపరింగ్ జరిగినట్లు అనేక ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. కావున కలెక్టర్ జోక్యం చేసుకుని విచారణ జరపాలని కోరారు.

## విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

వార్త 2లో..

## రజక వృత్తిదారులకు ఉపాధి రక్షణ కల్పించాలి

వార్త 4లో..

## విశాఖ అభివృద్ధికి అవకాశాలు

వార్త 4లో..

# నేడు విశాఖకు సిఎం

## 6న నీతి అయోగ్, విఎంఆర్‌డిఎ ప్రాజెక్టులపై సమీక్ష

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు గురువారం రాత్రి 9.40 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా రాత్రి 10.05 గంటలకు టిడిపి జిల్లా కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌కు వెళ్తారు. పార్టీ విశాఖ జిల్లా ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో కాసేపు ముచ్చటిస్తారు. 6న విశాఖలో జరిగే పలు ప్రాజెక్టుల సమీక్షలో ఆయన పాల్గొంటారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం నగరంలోని నోవాటల్ హోటల్‌లో జరిగే డీప్ టెక్నాలజీ సమ్మిట్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు మధ్యాహ్నం నుంచి విఎంఆర్‌డిఎ ప్రాజెక్టుల బాబు సమీక్ష చేస్తారు. అలాగే నీతి అయోగ్ సమావేశం విఎంఆర్‌డిఎ ఉద్యోగ భవన్‌లో జరుగనుంది. దీనిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

### గతంలో ఐటి - నేడు డిటి.. బాబు పాలసీ

ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలో పలు పాలసీలు తీసుకురావడం తెలిసిందే. టూరిజం, ఐటి సెక్టార్ల కోసం గతంలో అనేక సార్లు దేశ, విదేశాల్లో చంద్రబాబు పర్యటనలు జరిపి ఆ రంగాలను ఎపిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. తాజాగా డ్రోన్ టెక్నాలజీలో దేశంలోనే ఎపిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తానంటూ 2024లో అధికారం చేపట్టాక బాబు రూట్‌మ్యాప్ ప్రకటించారు. తాజాగా డీప్ టెక్నాలజీపై విశాఖలో జరిగే సమీక్షలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'వేవ్ ఆఫ్ ఇన్నోవేషన్' శాస్త్రీయ, సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం డీప్ టెక్నాలజీ ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించి తాజాగా ఈ విధానంపై ఫోకస్ పెట్టాలని తలంచింది.

## 6 నుండి విశాఖలో ట్రాన్స్‌పోర్ట్ అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** ఎపిఎస్ ఆర్‌టిసి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుండి మూడు రోజుల పాటు ఆల్ ఇండియా పబ్లిక్ బస్ ట్రాన్స్ పోర్టు అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్ జరుగుతుందని ఎపిఎస్ ఆర్‌టిసి జోన్ వన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.విజయ్ కుమార్ మీడియాకు బుధవారం తెలిపారు. కైలాసగిరి పోలీస్ మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో ఎపి డిజిపి, ఆర్‌టిసి సిఎండి సిహెచ్‌డి తిరుమలరావు,తదితరులు పాల్గొంటారన్నారు. ఆఖరి రోజు ఆదివారం సాయంత్రం మూడు గంటలకు జరిగే ముగింపు ఉత్సవాల్లో రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖా మంత్రి ఎం.రామ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

### పోటీల నిర్వహణపై సమీక్ష

పోటీల నిర్వహణపై బుధవారం సాయంత్రం జిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పలనాయుడు సంబంధిత అధికారులతో చర్చించారు. దేశంలో ఉన్న 20 ఆర్‌టిసి సంస్థల ఉద్యోగులు ఈ మిగతా 2లో..



నివాళ్లర్పిస్తున్న కలెక్టర్, సిపి, నేవీ అధికారులు

# యుద్ధ వీరులకు ఘన నివాళి

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** తూర్పు నౌకాదళ కమాండ్‌లోని 1971 యుద్ధం సహా వివిధ సమయాల్లో అమరులైన సైనికులకు నేవీ డే - 2024లో భాగంగా బుధవారం ఉదయం అధికారులు నివాళులు అర్పించారు. విశాఖపట్నం బీచ్‌లోని 'విక్టరీ ఎట్ సీ' వార్ మెమోరియల్ వద్ద ఫ్లాగ్ ఆఫీసర్ (జలాంతర్గాములు) రియర్ అడ్మిరల్ చేతన్ చందేగావే పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంకబ్రతా బాగ్చి, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్, నేవీ ఫౌండేషన్ వైజాగ్ చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ ఎవిఎస్‌ఎం రియర్ అడ్మిరల్ టి.సుధాకర్ పాల్గొన్నారు.

# విశాఖ నుంచి పలు ప్రత్యేక రైళ్లు

## ప్రయాణికుల రద్దీ నియంత్రణకు చర్యలు

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికుల అదనపు రద్దీని నియంత్రించేందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం - చెన్నయ్ ఎగ్మోర్ - విశాఖపట్నం, విశాఖపట్నం - షాలిమార్ - విశాఖపట్నం, సంబల్‌పూర్ - ఈరోడ్ - సంబల్పూర్, భువనేశ్వర్ - యశ్వంత్‌పూర్ - భువనేశ్వర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 08557 విశాఖపట్నం - చెన్నయ్ ఎగ్మోర్ ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 7 నుంచి 2025 మార్చి 1 వరకు ప్రతి శనివారం రాత్రి 19.00 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.45 గంటలకు చెన్నయ్ ఎగ్మోర్ చేరుకుంటుంది. 08558 చెన్నయ్ ఎగ్మోర్ - విశాఖపట్నం ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 8 నుంచి 2025 మార్చి 2 వరకు ప్రతి ఆదివారం ఉదయం 10.30 గంటలకు చెన్నయ్ ఎగ్మోర్ నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 22.35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

08508 విశాఖపట్నం - షాలిమార్ ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 10 నుండి 2025 మార్చి 4 వరకు ప్రతి మంగళవారం ఉదయం 11:20 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 3:00 గంటలకు (బుధవారం) షాలిమార్ చేరుకుంటుంది. 08507 షాలిమార్ - విశాఖపట్నం ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 11 నుంచి 2025 మార్చి 5 వరకు ప్రతి బుధవారం ఉదయం 5:00 గంటలకు షాలిమార్ నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 20:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

08311 సంబల్‌పూర్ - ఈరోడ్ ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 11 నుంచి 2025 మార్చి 5 వరకు ప్రతి బుధవారం ఉదయం 11:35 గంటలకు సంబల్‌పూర్ నుండి బయలుదేరి అదేరోజు రాత్రి 21:30 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 21:32 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 20.30 గంటలకు ఈరోడ్ చేరుకుంటుంది. 08312 ఈరోడ్ - సంబల్‌పూర్ ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 13 నుంచి 2025 మార్చి 7 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 14:45 గంటలకు ఈరోడ్‌లో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 13:08 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 13:10 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి శనివారం 23:15 గంటలకు సంబల్‌పూర్ చేరుకుంటుంది.

02811 భువనేశ్వర్ - యశ్వంత్‌పూర్ ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 7 నుండి 2025 ఫిబ్రవరి 22 వరకు ప్రతి శనివారం 19:15 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మరుసటి రోజు ఆదివారం తెల్లవారుజామున 1:53 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 1:55 గంటలకు బయలుదేరి సోమవారం అర్ధరాత్రి 00.15 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. 02812 యశ్వంత్‌పూర్ - భువనేశ్వర్ ప్రత్యేక రైలు 2024 డిసెంబర్ 09 నుంచి 2025 ఫిబ్రవరి 24 వరకు ప్రతి సోమవారం ఉదయం 4:30 గంటలకు యశ్వంత్‌పూర్ నుండి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 4:30 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 04:32 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 12.15 గంటలకు భువనేశ్వర్‌కు వెళ్తుంది.

### మొదటి పేజీ తరువాయి..

### మత్స్యకారులకు ఫెంగల్ దెబ్బ

వేట నిషేధ భృతి రూ 20 వేలు ఇంకా ఇవ్వలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

**తరుచూ తుపాన్లతో ఇక్కట్లు**



వాయు గుండం, తుపాన్లు, వేట విరామ సమయం.. ఇలా అన్నీ కలిపితే ఏడాదిలో సుమారు 4 నుంచి 5 నెలల పాటు వేట ఉండటం లేదు. తాత ముత్తాతల నుంచి చేపల వేట తప్పితే ఇతర ఏ వృత్తీ మాకు అలవాటు లేదు.

**వి.పరదేశి, మత్స్యకారుడు, బోయి వీధి, భీమిలి**



ఏర్పాట్లుపై సమీక్ష జరుపుతున్న అప్పలనాయుడు

### 6 నుండి విశాఖలో ట్రాన్స్‌పోర్ట్ అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్

అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. వివిధ రాష్ట్రాల ఆర్‌టిసి సంస్థల నుంచి 450 మంది క్రీడాకారులు పాల్గొంటారని, బుధవారం గుజరాత్ ఆర్‌టిసి నుండి 24 మంది, బిఎంటిసి నుంచి 50 మంది క్రీడాకారులు విశాఖపట్నం వచ్చారని తెలిపారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

### విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** ఊహించని రీతిలో జరిగే ప్రమాదాలు, సంభవించే ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను ముందుగానే పసిగట్టి సిద్ధంగా ఉండాలని సూచించారు. బుధవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో విపత్తుల నిర్వహణ, ఇతర అంశాలపై ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి జిల్లా రెవెన్యూ అధికారి, ఇతర విభాగాల అధికారులతో కలిసి వర్చువల్‌గా భాగస్వామ్యమైన కలెక్టర్ జిల్లాలో చేపట్టబోయే చర్యలను వివరించారు. అనంతరం జిల్లా అధికారులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లా పరిధిలో శిథిలావస్థకు చేరిన వంతెనలు, లోతట్టు ప్రాంతాల్లో ఉండే కాలువలు, రిటైనింగ్ వాల్స్, తుపాను షెల్టర్లు, కొండవాలు ప్రాంతాల్లో నివసించే ప్రజల వివరాలను సేకరించి నివేదించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉండే ప్రాంతాలను ముందుగా గుర్తించాలని, తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్.భవానీ శంకర్, ఎఐ ఈశ్వరరావు, విపత్తుల నిర్వహణ విభాగం అధికారులు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### మెరిట్ జాబితా సిద్ధం

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** వికలాంగుల బ్యాక్ లాగ్ నియామకం 2023-24కు సంబంధించి విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం మొత్తం 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, అభ్యర్థుల సమాచారం నిమిత్తం జిల్లా వెబ్ సైట్ https://visakhapatnam.ap.gov.inలో వాటిని పొందుపరిచామని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎస్.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ తరగతి, వైకల్యం ప్రకారము 9 మెరిట్ జాబితాలు, తిరస్కరించబడిన దరఖాస్తులు జాబితా అందులో ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు జిల్లా వెబ్ సైట్‌లో జాబితా పరిశీలించుకొని అభ్యంతరాలు ఉంటే ఈ నెల 18లోపు తెలపాలన్నారు.

### ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-రంపచోడవరం :** విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎం.శిరీషా దేవి అన్నారు. మండలంలోని సీతపల్లి గురుకుల కళాశాలను, గురుకుల బాలికల పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ చక్కగా చదువుకోవాలన్నారు.



**IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S. 359/2023**

Between:
**CANARA BANK, Dabagardens Branch,** Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
**Smt. Denduluri Veeraveni** ...Defendant

**SUMMONS**

To, **The Defendant:**
**Smt. Denduluri Veeraveni,** W/o. P.Shridhar, D/o Sarabhacharyulu, Hindu, aged about 31 years, R/at Flat No.101, D.No.2-276, Radha Krishna Residency, Indira Nagar Colony, Visakhapatnam.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **10-12-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **10-12-2024 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
**K. NARASIMHA SAI,** Advocate
Ram Nagar, Visakhapatnam.

**IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S. 566/2023**

Between:
**CANARA BANK, Dondaparthy Branch,** Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
**Rupa Chauhan** ...Defendant

**SUMMONS**

To, **The Defendant:**
Rupa Chauhan, D/o. Ram Bilash, Hindu, aged about 27 years, R/at D.No.11-3-11, Radha Madhav,"Gangapur Layout, Waltair Uplands, Visakhapatnam-530003.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **12-12-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **12-12-2024 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
**K. NARASIMHA SAI,** Advocate
Ram Nagar, Visakhapatnam.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: BHEEMUNIPATNAM**
**O.S.510/2023**

Between:
**Sri Gurrala Satya Raju** ...Plaintiff
And
**Sri Dhakamarri Rama Rao** ...Defendant

**SUMMONS**

To, **The Defendant :**
**Sri Dhakamarri Rama Rao,** S/o. late Sanyasi Rao,Hindu, aged 40 years, R/at D.No.1-49-230/2, Bangla Metta, Bheemunipatnam, Tagarapuvalasa, Visakhapatnam District.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the matter stands posted to **12-12-2024** for your appearance on that day at **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte, as per law

(By Order of the Hon'ble Court)
**Y. PRATAP KUMAR, CH.A.V. RAO (Venkat)**
Advocates, Visakhapatnam.
Cell: 9866510995, 9290595769.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHEEMUNIPATNAM**
**I.A.1865/2024 in O.S.510/2023**

Between :
**Sri Gurrala Satya Raju** ...Petitioner/Plaintiff
And
**Sri Dhakamarri Rama Rao** ...Respondent/Defendant

**NOTICE**

To, **The Respondent :**
**Sri Dhakamarri Rama Rao,** S/o. late Sanyasi Rao, Hindu, aged 40 years, R/at D.No.1-49-230/2, Bangla Metta, Bheemunipatnam, Tagarapuvalasa, Visakhapatnam District.

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A. against you and the matter stands posted to **12-12-2024** for your appearance on that day at **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in"your absence, ex-parte, as per law.

(By Order of the Hon'ble Court)
**Y. PRATAP KUMAR, CH.A.V. RAO (Venkat),**
Advocates, Visakhapatnam.
Cell: 9866510995, 9290595769.

**IN THE HONOURABLE COURT OF THE IVTH ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**I.A. 213/2023 in O.S. 635/2016**

**Between :**
Rasamsetti Rohini Satya (Minor) Represented by her mother and Natural Guardian Rasamseeti Sruthi .. Petitioner/Plaintiff
**And**
Rasamsetti Venkatanaidu & 4 Others .. Respondents/Defendants

**NOTICE**

**R-4 :**
Pitta Renuka Reddy W/o Kuthadi Eshwar Prasad Hindu, aged 37 Years, Residing at 33-14-258,Main Road, Allipuram, Visakhapatnam.

**NOTICE**

ఇందుమూలంగా మీకు (R4) తెలియజేయునది ఏమనగా పై దావాలో వాదిగారు దావా షెడ్యూలు ఆస్థులను "ఆరు వాటాలు"గా వేసి 1/6 వంతు వాటాను వాదిగారికి ఇవ్వమని కోరుచూ పై దావాను వేసివున్నారు. దావాపై కోర్టులో విచారణలో వుండగా దావా షెడ్యూలు ఆస్థిలో కొంత భాగాన్ని మీరు (R4) కొనివున్నారని, సదరు కొనుగోలు చెల్లదని పై వాదిగారు I.A.213/2023 in O.S. No : 635/2016 వేసి మిమ్మల్ని కూడా ఒక ప్రతివాదిగా చేర్చమని పెట్టి ఉన్నారు. I.A.213/2023 in O.S. No : 635/2016 వాయిదా తేది : 20.12.2024న మీ హాజరు నిమిత్తమైవున్నది. కావున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై తేదీన 10.30గం॥లకు పై కోర్టులో హాజరు అయ్యి, మీ తరపున వాదనను దాఖలు చేసుకోవలెను. లేనిచో మీ పరోక్షంలో మీపై కోర్టు వారు తగు "orders" జారీ చేయుదురు అని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

**M.V. PARVATEESAM**
వాది తరపున న్యాయవాది
BHEEMUNIPATNAM
VISAKHAPATNAM - 531 163
**Cell: 9849652677**

**IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VISAKHAPATNAM**
**OS 282/2024**

**Between:**
Bhimavarapu Srinivas Reddy **...Plaintiff**
**And:**
1. M/s Vedha Home Care Enterprises, rep by its managing partner Boddapu Hema
2. Boddapu Hema **...Defendants**

**NOTICE**

To,
Respondent-1; M/s Vedha Home Care Enterprises rep by its managing partner Boddapu Hema, W/o Krishna Govinda Rao, Hindu, aged 46 years, residing at Flat No 402, Padmasree Villa, Near Shadhee Khana, Akkayapalem, Visakhapatnam-16
Respondent-2; Boddapu Hema, W/o Krishna Govinda Rao, Hindu, aged 46 years, residing at Flat No 402, Padmasree Villa, Near Shadhee Khana, Akkayapalem, Visakhapatnam-16

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you (Defendant-1&2) and the same stands posted to 20-12-2024 at 10:30 AM. for your appearance, on that day you are personally or through an Advocate attend before the Honourable Court at 10:30 AM failing which the matter will heard and determined in your absence exparte as per law.

**J.V.RAGHAVENDRA RAO**
**ADVOCATE**
**VISAKHAPATNAM,**
**Ph:9440287526**

# ఆగిన రహదారి విస్తరణ



కొంత వరకే విస్తరించి వదిలేసిన రహదారి పనులు

## ఆరిలోవలో ట్రాఫిక్ కష్టాలు

## అవస్థలు పడుతున్న వాహనదారులు

**ప్రజాశక్తి - ఆరిలోవ** : ఆరిలోవ ప్రాంతంలో గత ప్రభుత్వం హయాంలో ప్రధాన రహదారి విస్తరణ పనులు ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఆరిలోవ ప్రాంతంలో ఉన్న ట్రాఫిక్ కష్టాలు కొంతవరకైనా తీరుతాయని అందరూ భావించారు. అయితే ఆ పనులు సగంలో వదిలేయడంతో అందరూ నిరుత్సాహ పడుతున్నారు. సుమారు లక్షకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వాటికి తగ్గట్టు రహదారులు విస్తరించక పోవడంతో వాహనదారులు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతానికే చెందిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జివిఎంసి నిధులు సుమారు రూ.11 కోట్లతో రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. బిఆర్‌టిఎస్ రహదారి పెదగదిలి నుంచి తోటగరువు, బాలాజీనగర్ గుండా అంబేద్కర్ కూడలి వరకు, అటు బిఆర్‌టిఎస్ చినగదిలి నుంచి సూర్యతేజనగర్ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు బ్రిడ్జులు, రెండు వరుసల రహదారి విస్తరణ పనులు ప్రారంభించారు. పెదగదిలి నుంచి తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు, అటు చినగదిలి సాయిబాబా ఆలయం నుంచి సూర్యతేజనగర్ వరకు సుమారు 80 అడుగుల రన్ వే తలపించే రహదారులు, బ్రిడ్జి పనులు పూర్తి చేశారు. మిగతా పనులను మధ్యలోనే వదిలేశారు. కొంత మంది స్థానిక రాజకీయ నాయకులు అడ్డుకోవడం వల్లే ఈ పనులు ఆగిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారి విస్తరణ పనులు చేపడితే నివాసాలు, వాణిజ్య సముదాయాలు తగ్గిపోతాయని నాయకులు అడ్డుపడుతున్నట్లు స్థానికంగా చర్చ నడుస్తోంది. కొంత మంది స్వార్థం కోసం వెనక్కి తగ్గితే కొన్ని వేల మంది రోజూ ట్రాఫిక్ కష్టాలు పడక తప్పదు. ఇప్పటికైనా పాలకపక్షం ఎమ్మెల్యే చొరవ తీసుకొని విస్తరణ పనులు చేపట్టేలా చూడాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## 5, 6న డైట్‌లో 'కళాఉత్సవ్'

**ప్రజాశక్తి -భీమునిపట్నం** : ఉమ్మడి విశాఖ జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10, 11, 12 తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక డైట్‌లో ఈ నెల 5,6 తేదీల్లో 'కళా ఉత్సవ్' జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు డైట్ ప్రిన్సిపల్ ఎం.జ్యోతికుమారి తెలిపారు. గాత్ర సంగీతం, వాద్య సంగీతం, నృత్యం, నాటక రంగం, దృశ్య కళలు, సంప్రదాయ కథలు, బుర్రకథ, ఒగ్గు కథ చెప్పడం అనే అంశాలపై ఆయా తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే వారు మేకప్, ఇతర సామగ్రిని వెంట తెచ్చుకోవాలని, ఉపాధ్యాయుల ద్వారా మాత్రమే శిక్షణ పొంది ఉండాలని సూచించారు.

## బర్గర్‌కింగ్ 4వ బ్రాంచి ప్రారంభం

**ప్రజాశక్తి -మధురవాడ** : బర్గర్ కింగ్ విశాఖలో 4వ బ్రాంచిని మధురవాడ మిథిలాపూరి వుడాకాలనీ రోడ్డులో సంస్థ సౌత్ ఇండియా అధ్యక్షులు కెవి.సాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, బర్గర్ కింగ్ సంస్థకు మంచి పేరు ఉందని, ఇక్కడ లభించే బర్గర్స్, చికెన్ వింగ్స్, పఫ్‌లకు చాలా మంది అభిమానులు ఉన్నారని తెలిపారు. ఇక్కడ లభించే స్పెషల్ వెజ్ అండ్ నాన్ వెజ్ అన్ని రకాల బర్గర్‌లకు మంచి ప్రత్యేకత ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఐఎఫ్ఎస్ విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి, పిఎం.పాలెం సిఐ జి.బాలకృష్ణ, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, విశిష్ట అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్తలు నంబూరి వెంకట సంతోష్, ఎన్.రాజన్‌రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో జిఎంఆర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



బర్గర్ కింగ్ ప్రారంభంలో అతిథులు

## 11న డిఇఓ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నిరసన

**ప్రజాశక్తి - ఆరిలోవ** : విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నెల 11న డిఇఒ కార్యాలయాల ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు నిరసన చేపట్టనున్నారు. ఈ మేరకు డిఇఒ ఎన్.ప్రేమ్‌కుమార్‌కు యుటిఎఫ్ జిల్లా ఆధ్యక్ష, కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్ బుధవారం నిరసన చేపట్టే నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ పరిపాలనకు, ప్రస్తుత ప్రభుత్వానికి పెద్దగా తేడా లేకుండానే విద్యాశాఖాధికారులు నిర్ణయాలు ఉంటున్నాయని తెలిపారు. పదో తరగతి పరీక్షల సంసిద్ధత పేరుతో విడుదల చేసిన 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ యాక్షన్ ప్లాన్‌తో ఆదివారాలు, పండగ దినాల్లో సైతం ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ అసంబద్ధ విధానాలు ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నట్టు తెలిపారు. వీటిని వ్యతిరేకిస్తూ ఈ నెల 11, 16 తేదీల్లో డిఇఒ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.రాంబాబు, కార్యదర్శులు రియాజ్ అహ్మద్, టి.జగన్, నాయకులు శాభో తదితరులు పాల్గొన్నారు.



డిఇఒకు నిరసన నోటీసు అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

## వెల్లంకిలో 'భూసార హెల్త్'



భూసార హెల్త్ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖాధికారులు

**ప్రజాశక్తి -ఆనందపురం** : మండలంలోని వెల్లంకి గ్రామంలో భూసార (సాయిల్) హెల్త్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకంపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యాన గ్రామసభ నిర్వహించారు. కేంద్రీయ విద్యాలయం వాల్తేరు విద్యార్థులు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ ఎడిఎ సిహెచ్.సుబ్రహ్మణ్యం పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకం ప్రాధాన్యతను వివరించారు. భూసార పరిరక్షణ, భూసార పరీక్ష, విద్యార్థుల పాత్రను వివరించారు. గతంలో ఇదే విద్యార్థులు రైతులతో సమావేశంలో పాల్గొని మట్టి నమూనాలు సేకరించి, దాన్ని పరీక్ష చేసిన పిదప, పరీక్ష ఫలితాల వివరాలను విద్యార్థులే ఈ మీటింగ్‌లో రైతులుకు వివరించారు. పంటల సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహనా కల్పించారు. కేంద్రీయ ఉపాధ్యాయులు, బయాలజీ లెక్చరర్ డాక్టర్ ఎర్రయ్య మాటాడుతూ, పరీక్షల అనంతరం భూసార పరీక్షల కార్డులను అనుసరించి ఎరువులు ఏయే మోతాదుల్లో వాడాలో వివరించారు. అనంతరం స్థానిక ఎంపిటిసి సభ్యులు అప్పలనాయుడు చేతులు మీదుగా భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ హరికృష్ణ, కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయులు బి. కల్పన, విఎఎ రమేష్, రైతులు పాల్గొన్నారు. అనంతరం వెల్లంకి, వేములవలస గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం రబీ కాలంలో రాగి పంట సాగును ప్రోత్సాహిస్తూ, రాగి విత్తనాలను రాయితీపై అందించారు. రైతులందరూ ఈ -పంటలో నమోదు చేసుకోవాలని, డ్రిప్, స్ప్రింక్లర్ కావాల్సిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ స్వాతి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

# నేరాలు ఘోరాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాశక్తి -నక్కపల్లి:** మండలంలోని ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు సిఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన పిరుమల చంటి( 75 ) టీవీఎస్ ఎక్స్ఎల్ బండి పై తుని వెళ్లి తిరిగి వస్తుండగా ఒడ్డుమెట్ట వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న వ్యాన్ బలంగా ఢీకొనడంతో చంటి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రస్తుతం ఆయన అయ్యప్ప మాల దీక్షలో ఉన్నారు.. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు.

## 40 లీటర్ల నాటుసారా స్వాధీనం

**ప్రజాశక్తి-చోడవరం :** స్థానిక ఐటిఐ కాలనీలో జలగడుగల దుర్గ అనే మహిళ నుండి 40 లీటర్ల నాటుసారాను స్థానిక ఎక్సైజ్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకొని ఆమెను అరెస్టు చేశారు. అనంతరం ఆమెను కోర్టుకు తరలించగా కోర్టు రిమాండ్ విధించడంతో సెంట్రల్ జైలుకు తరలించారు. చోడవరం ఎక్సైజ్ సీఐ కె.వి.పాపు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై ఎం శేఖరం, కానిస్టేబుల్స్ రాధా, అప్పలనాయుడు, భీమ, రాము నాయుడుతో కలిసి ఐటిఐ కాలనీ పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మహిళ నాటుసారాతో పట్టుబడింది.

## మహిళపై హత్యాయత్నం

**ప్రజాశక్తి-సీతమ్మధార :** ఒక మహిళపై హత్యాయత్నం చేసిన సంఘటన నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లో ఒక ఆటోలో స్నేహితురాలితో కలిసి అంగన్‌వాడీ టీచర్ రహీమునిత బేగం ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో వారి మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో వివాదం తలెత్తింది. రహీమునిత బేగం స్నేహితురాలు అగ్గిపుల్ల తీసి నిప్పంటించింది. దీంతో రహీమునిత బేగం చీరకు నిప్పంటుకొని మంటలు వ్యాపించాయి. గాయాలపాలైన రహీమునిత బేగమ్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. రహీమునిత బేగం భర్త ఆదం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో డబ్బులు ఇవ్వలేదనే కోపంతో స్నేహితురాలు దాడికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. అగ్గిపెట్టెతో పాటు పెట్రోల్‌కూడా ఆమె తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. దీంతో దాడిచేసిన మహిళపై హత్యాయత్నం కేసును నాలుగో పట్టణ పోలీసులు నమోదుచేశారు.

## గంజాయి నిందితులకు పదేళ్ల జైలు

**ప్రజాశక్తి-లీగల్ :** గంజాయి కలిగి ఉండి, విక్రయించారనే అభియోగం రుజువైనందున ముగ్గురికి పదేళ్లు జైలు శిక్ష విధిస్తూ విశాఖపట్నం గంజాయి వంటి మత్తుమందుల కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం కం ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.వెంకటరమణ తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున వాదనను వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిఎస్ఎన్‌వి.ప్రసాదరావు కథనం ప్రకారం... గూడెం కొత్తవీధి మండలం, దారకొండ గ్రామానికి చెందిన కిల్లో జన్నీ, కిల్లో సీతా, కిల్లో కమల 2018 మార్చి 20వ తేదీన గూడెం కొత్త వీధి మండలంలో 50 కిలోల గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా నాకాబందీలో ఉన్న ఎక్సైజ్ గోల్కొండ సిఐ అరెస్ట్ చేశారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టారు. దర్యాప్తు అనంతరం నేరాభియోగ పత్రాన్ని సంబంధిత కోర్టులో దాఖలు చేశారు. విచారించిన న్యాయమూర్తి పైవిధంగా బుధవారం తీర్పు వెల్లడించారు.

## కెపి శ్రీవాస్తవ మెడల్‌కు అబ్దుల్ డి ఖాన్ శాస్త్రీయ కథనం



**ప్రజాశక్తి - ఆరిలోవ** : అపోలో ఆసుపత్రి ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన నాలుగు శాస్త్రీయ పరిశోధనాల కథనాలు ఈ ఏడాది డిసెంబరులో బెంగళూరులో జరిగే ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో ప్రదర్శన కోసం ఆమోదించబడ్డాయి. ఆస్థియో ఆర్థరైటీస్ అండ్ రుమటాయిడ్ ఆర్థరైటీస్‌లో మోకాలి మార్పిడి ఫలితాల పోలికపై రాసిన కథనాలలో ఒకటి డాక్టర్ కెపి శ్రీవాస్తవ మెడల్ అవార్డుకు అంగీకరించింది. ఈమేరకు ఐఓఎ సైంటిఫిక్ డాక్టర్ అబ్దుల్ డీ ఖాన్‌కు లేఖ పంపించింది.

# రజక వృత్తిదారులకు ఉపాధి రక్షణ కల్పించాలి

## ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మడక రాజు




సభలో మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మడక రాజు

**ప్రజాశక్తి-మాధవధార :** ఆంధ్రప్రదేశ్‌లో రజక వృత్తిదారులకు ఉపాధి రక్షణ కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మడక రాజు డిమాండ్ చేశారు. కంచరపాలెం హైవేలోని బొట్టా నర్సింగరావు భవనంలో ఎపి రజకవృత్తిదారుల సంఘం విశాఖ జిల్లా మహాసభలు పివి.రమణ, ఆనంద్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ మహాసభకు రాష్ట్ర కమిటీ నుంచి ఎం.రాజు పరిశీలకులుగా హాజరై మాట్లాడుతూ, రజక వృత్తిదారులకు గత 30 ఏళ్లుగా ప్రభుత్వాలు అన్నివిధాలా ద్రోహం చేస్తున్నాయన్నారు. బిసి సంక్షేమమే ధ్యేయమని వచ్చే ప్రభుత్వాలన్నీ మాటలు చెబుతున్నాయని విమర్శించారు. నిధులు కేటాయించని బిసి కార్పొరేషన్ ఎందుకని ప్రశ్నించారు. గతంలో కార్పొరేషన్ నుంచి వృత్తికి లోన్లు, సబ్సిడీలు అమలయ్యేవని గుర్తుచేశారు. నేడు ఎన్నికల్లో వృత్తిదారులను వాడుకుంటున్నారు తప్ప ఎటువంటి సంక్షేమ పథకాలూ అమలు కావటం లేదన్నారు. దోబీఘాట్లు కొత్తవి ఏర్పాటు, ఉన్నవాటికి నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించే పని చేయడంలేదన్నారు. విశాఖపట్నంలో 50 వేల మంది రజకవృత్తిదారులు గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వచ్చి ఇళ్లల్లో పాచిపనులు, వాచ్ మ్యాన్‌లు, బిల్డింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారని, వీరికి ఎటువంటి రక్షణా లేదన్నారు. పనిప్రదేశాల్లో, నివాసప్రాంతాల్లో అవమానాలకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రజకవృత్తిదారులకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు మూడేళ్లలో చేసిన పోరాటాలు, సాధించిన విజయాలను వివరిస్తూ భవిష్యత్తు మూడేళ్లకు ప్రణాళికను ప్రకటించారు. రజక వృత్తిదారులకు ఏ సమస్య వచ్చినా ఎపి రజకవృత్తిదారుల సంఘం (ఆర్‌విఎస్) అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల వృత్తిని కోల్పోవల్సి వస్తోందన్నారు. రజక వృత్తిదారులకు బిసి కార్పొరేషన్ నుంచి రుణాలు మంజూరు చేయాలని, బొగ్గు ఉచితంగా సరఫరా చేయాలని, పిల్లల విద్యకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని, దోబీఘాట్‌లకు ఉచిత కరెంటు సదుపాయం కల్పించాలని, 50ఏళ్ల వయస్సు వారికి ప్రభుత్వ పెన్షన్ ఎటువంటి నిబంధనలు లేకుండా అమలుకోసం భవిష్యత్తు ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

### నూతన కమిటీ ఎన్నిక

ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పట్నాల వెంకటరమణ, మల్లేశ్వరపు ఈశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బైరిశెట్టి ఆనందరావు, సహాయ కార్యదర్శిగా మడక రమణ, కోశాధికారిగా ఎం.విజయ్‌కుమార్‌తో పాటు మరో 7గురు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.



పట్నాల వెంకటరమణ



మల్లేశ్వరపు ఈశ్వరరావు



బంటా కాలనీలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

## సిపిఎం మహాసభ జయప్రదానికి ప్రచారం

**ప్రజాశక్తి-పెందుర్తి :** పెందుర్తిలో ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే సిపిఎం విశాఖ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 92వ వార్డు పరిధి బంటా కాలనీలో సిపిఎం నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బి.రమణి పార్టీ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పెరిగిన ధరలతో ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో వివరించారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు. పేద ప్రజల కోసం సిపిఎం ఎప్పుడూ పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అప్పలనాయుడు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌పిసిఎల్ డైరెక్టర్ శెట్టి, అధికారులతో సొసైటీ పాలకవర్గ సభ్యులు

## వేజ్ రివిజన్‌పై వినతి

**ప్రజాశక్తి -ములగాడ :** హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీలో పనిచేస్తున్న సొసైటీ కార్మికుల అగ్రిమెంట్ వేజ్ రివిజన్, పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హెచ్‌ఆర్ డైరెక్టర్ శెట్టికి సంస్థ పాలకవర్గ సభ్యులు బుధవారం వినతిపత్రం అందజేశారు. సంస్థ హెచ్‌ఆర్ కార్యాలయంలో సంస్థ హెచ్‌ఆర్ చీఫ్ మేనేజర్ శ్రీకాంత్ ఆధ్వర్యాన చర్చలు జరిపారు. సమస్యలకు హెచ్‌ఆర్ డైరెక్టర్ శెట్టి సానుకూలంగా స్పందించారు. సొసైటీ కార్మికుల మెడికల్ ఇన్స్యూరెన్స్ త్వరలోనే జరుగుతుందని డైరెక్టర్ శెట్టి తెలిపారు. సొసైటీ కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి హెచ్‌పిసిఎల్‌లో పనిచేస్తున్నారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంస్థ చీఫ్ మేనేజర్ శ్రీకాంత్‌కు చెప్పారు. మార్చిలోగా ఎగ్రిమెంట్ చేయాలని కింది స్థాయి అధికారులకు సూచించారు. ఈ చర్చల్లో సొసైటీ పాలకవర్గ అధ్యక్షులు ఎన్‌వి.రమణ, వైస్ ప్రెసిడెంట్ బి.చిన్నారావు, కార్యదర్శి నూనెల పైడిరాజు, డైరెక్టర్లు సర్వశుద్ధి శ్రీనివాసరావు, వై.అప్పలరాజు, చెల్లిబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బియాండ్ ద క్లాస్ రూమ్ పుస్తకావిష్కరణ

**ప్రజాశక్తి-విశాఖపట్నం :** ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగంలో ఇటీవల నిర్వహించిన జాతీయ సదస్సు పరిశోధనా పత్రాల సంకలనం మూడవ సంచిక బియాండ్ ద క్లాస్ రూమ్‌ను ఏయు వీసీ ఆచార్య జి.శశిభూషణరావు బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి శశిభూషణరావు మాట్లాడుతూ, నూతన విద్యా విధానంపై నిర్వహించిన జాతీయ సదస్సు అనేకమంది నిపుణులతో చర్చలు, విలువైన సూచనలకు మార్గం చూపిందన్నారు. ఈ సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాలను ప్రత్యేక సంచికగా తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పుస్తక సంపాదకులను అభినందించారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ కె.ఈశ్వర్‌కుమార్, ప్రత్యేక సంచిక సంపాదకులు, విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, డాక్టర్ ఎంవిఎస్ఎస్ ప్రకాష్‌రావు, డాక్టర్ ఎం.అబ్దుల్ జుల్ఫికర్ అలీ పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-విశాఖపట్నం :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణ రావు బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వేడుకలను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అసెంబ్లీ హాల్‌లో 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ- సి టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆచార్య టి.షారోన్‌రాజు, అకడమిక్ ఎఫైర్స్ డీన్ ఆచార్య కె.ఈశ్వరకుమార్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్తి కాని పనులు



అసంపూర్తిగా నిలిచిన పనులు

**ప్రజాశక్తి-సీతమ్మధార :** జివిఎంసి 14వ వార్డు బాలయ్య శాస్త్రి లే-అవుట్‌లో ఏడాది క్రితం చేపట్టిన పనులు నేటికీ పూర్తికాకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు పలు అవస్థలు పడుతున్నారు. జివిఎంసి 14వ వార్డు పరిధి సాయిబాబా గుడి వద్ద నూతన రోడ్లు, కల్వర్టులు, ఫుట్‌పాత్ నిర్మాణాలకు ఏడాది క్రితం గత వైసిపి ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు. సుమారు రూ.2 కోట్ల అంచనాతో పనులు చేపట్టారు. శంకుస్థాపన చేసి ఏడాదవుతున్నా ఇంతవరకు పనులు పూర్తికాలేదు. ఈ పనుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ ఫుట్‌పాత్ పనుల కోసం తవ్వకాలు జరిపి పూర్తి చేయకపోవడంతో అటువైపుగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మార్గంలో ప్రధానంగా గుడులు, పాఠశాలలు ఉన్నాయి. దీంతో ఎక్కువగా రాకపోకలు ఉంటాయి. ఫుట్‌పాత్‌పై నడవడానికి వీలు లేకుండా ఉంది. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని జివిఎంసి కమిషనర్ స్పందించి పనులు వేగవంతం చేయించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. దీనిపై ఎఇ శ్రీనివాసరావును వివరణ కోరగా మధ్యలో వర్షాలు పడడంతో ఆలస్యం అయిందని, మరో పది రోజుల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని తెలిపారు.

## సుబ్బారెడ్డికి అరుణాంజలి

**ప్రజాశక్తి -కరాస:** ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నటుడు, దర్శకుడు సుబ్బారెడ్డికి ప్రజానాట్యమండలి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్‌జీ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజానాట్యమండలి వీధి నాటకోత్సవాలు ఎక్కడ జరిగినా నాటికలు ప్రదర్శించే వారన్నారు. ఆయన నటనలో జీవించేవారని తెలిపారు. ఆయన ప్రజానాట్యమండలికి దన్నుగా నిలిచేవారన్నారు.

## పలువురి పరామర్శ

**ప్రజాశక్తి -తగరపువలస :** జివిఎంసి ఒకటో వార్డుకు చెందిన సిపిఐ మాజీ కౌన్సిలర్ తూతిక సోమరాజు మృతి చెందిన నేపథ్యంలో వివిధ పార్టీలకు, కార్మిక సంఘాలకు చెందిన నాయకులు బుధవారం అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంవి.గురుమూర్తి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, సిపిఐ నాయకులు కె.రాంబాబు, ఈశ్వరరావు, సిపిఎం జోన్ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, నాయకులు రవ్వ నరసింగరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## 14న మైత్రి వాక్

**ప్రజాశక్తి-విశాఖపట్నం :** ఆంధ్ర విశ్వవిద్యాలయం హ్యూమన్ జెనిటిక్స్ విభాగం, ఏక ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ నెల 14వ తేదీన మైత్రి వాక్ - 1.0ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణరావు ఆయన కార్యాలయంలో బుధవారం విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని, ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపాలన భవనం నుంచి టిఎల్ఎన్ సభా హాల్ వరకు సాగుతుందని తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ అవగాహనా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివరాలకు maitriwalk@gmail ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.లక్ష్మి, పి.పద్దయ్య, డి.ఉదయ్‌కుమార్, టి.మహంకాళి పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధికి అవకాశాలు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు



విఎంఆర్ సెంట్రల్ ప్రారంభంలో మంత్రి అయ్యన్నపాత్రుడు

**ప్రజాశక్తి -గాజువాక :** విశాఖపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి మంచి అవకాశాలు ఉన్నాయని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అగనంపూడి జనరల్ హాస్పిటల్‌కు వెళ్లే రహదారిలో విఎంఆర్ సెంట్రల్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విజయవాడ రాజధాని తర్వాత, విశాఖపట్నానికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. గత ప్రభుత్వం విశాఖను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి షాపింగ్‌మాల్స్ మరిన్ని రావాలని కోరారు.

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇలాంటి మల్టీ థియేటర్ కం మాల్స్ విశాఖ నగరంలో ఉండేవని, ఇప్పుడు గాజువాకలో కూడా రావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ అధినేత వై.వెంకన్న చౌదరి, సిహెచ్.సత్యనారాయణరెడ్డి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# 6 నుంచి రెవెన్యూ సదస్సులకు సిద్ధం కావాలి

## కలెక్టర్ విజయ కృష్ణన్

**ప్రజాశక్తి-అనకాపల్లి**

ఈనెల 6 నుంచి జనవరి 8 వరకు నిర్వహించే రెవిన్యూ సదస్సులకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. సదస్సులు నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామసభ బృందంలో తహశీల్దార్, ఆర్ఐ, సంబంధిత గ్రామాల విఆర్ఒ, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు ప్రతినిధి (అవసరమైన చోట), రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి, అటవీ శాఖ ప్రతినిధి (అవసరమైన చోట) ఉంటారని వివరించారు. గ్రామ సభలలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వాటికి వెంటనే రసీదుని జారీ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ మాడ్యూల్‌లో అన్ని ఫిర్యాదులను నమోదు చేయాలన్నారు. క్షేత్ర సందర్శనతో ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ నిర్వహించి, ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. తహశీల్దార్ నేతృత్వంలోని బృందం విచారణకు వెళ్లే షెడ్యూలు ముందుగా తెలియజేయాలన్నారు. గ్రామంలో రీ-సర్వే చేసి ఉంటే, కొత్తగా తయారు చేసిన ఆర్ఓఆర్‌ను గ్రామంలో చదివి, అభ్యంతరాలు ఏవైనా ఉంటే పరిశీలించాలని సూచించారు. కోర్టు కేసులను, ముఖ్యంగా హైకోర్టు కేసులను గుర్తించడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. వ్యాజ్యం ఉన్న ప్రజలు తమ సమస్యలను తహసీల్దార్, ఆర్‌డిఒకి పరిష్కారానికి అభ్యర్థించవచ్చని తెలిపారు. సరిహద్దు వివాదాలు ఉంటే, మండల సర్వేయర్‌ను నియమించి భూమిని సర్వే చేయడం ద్వారా పరిష్కరించ వచ్చని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార స్థితిని రాష్ట్రస్థాయిలో ఆన్‌లైన్‌లో పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు. గ్రామసభ సమయంలో పిటిషన్లను నమోదు చేయడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులకు కనీసం 2 రోజుల ముందుగా గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేయాలన్నారు.

రెవెన్యూ సదస్సుల సమయంలో గ్రామాల్లో ప్రదర్శించడానికి వివిధ నిర్ణీత రంగులలో చిత్రీకరించిన ప్రభుత్వ భూములతో అన్ని గ్రామ మ్యాప్ కాపీలను సిద్ధం చేయాలని సూచించారు. గత రెవెన్యూ సదస్సులో స్వీకరించిన అర్జీలు, విజ్ఞప్తుల వివరాలను, వాటిపై తీసుకున్న చర్యలను ప్రజలకు 'చర్యలు తీసుకున్న నివేదిక" అందించడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి, నర్సీపట్నం, అనకాపల్లి ఆర్‌డిఒలు వివి రమణ, ఆయుషా, జిల్లా భూగర్భ గనులు శాఖ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసులు, జిల్లా అబ్కారి శాఖ అధికారి బి సుధీర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కెవిఎల్ మూర్తి, జిల్లా సర్వే, లాండ్స్ సహాయ సంచాలకులు గోపాలరాజు, తహశీల్దార్లు, అబ్కారి శాఖ అధికారులు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్

### కెమికల్ ఇండస్ట్రీపై వర్క్ షాప్

**ప్రజాశక్తి-పరవాడ :** కెమికల్ ఇండస్ట్రీపై ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ మంగళ, బుధవారాలలో స్టీల్ ప్లాంట్ లెర్నింగ్ సెంటర్‌లో వర్క్ షాప్ నిర్వహించారు. విశాఖపట్నం జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్, సొసైటీ ఫర్ ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ సహకారంతో రసాయన పరిశ్రమలో భద్రత, అత్యవసర నిర్వహణ అనే అంశంపై రెండు రోజుల పాటు ఈ వర్క్ షాప్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ కెమికల్ ఫ్యాక్టరీలకు చెందిన 270 మంది ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. ఫార్మా జెల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అనంత బార్బాడీకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వర్క్స్ ఐఎన్ఎల్ రంజన్ మహంతి మాట్లాడుతూ ప్రాసెస్ పరిశ్రమలలో ఎన్ఫోర్స్మెంట్, ఫ్యాక్టరీ విభాగం భాగస్వామ్యం కీలకమని తెలిపారు. విశాఖపట్నం ఫ్యాక్టరీల జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మా కంపెనీల్లో పెద్ద ప్రమాదాలు నివారించే బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో లారస్ ల్యాబ్ ఏవిపి శ్రీనివాసరావు, ఎపి సొసైటీ ఫర్ ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ జిఎం ఈఎంఎస్ కె రామచంద్రరావు, విజయనగరం, విశాఖపట్నం డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్స్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జివి సత్యనారాయణ, బి రాంబాబు, కే సుధాకర్ పాల్గొన్నారు.

### డివిఎన్‌లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శన

**ప్రజాశక్తి-అనకాపల్లి :** విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత ప్రతిభను వెలికి తీయడంలో భాగంగా బుధవారం అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌పై విద్యార్థులచే ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు తమ స్వహస్తాలతో తయారు చేసిన వివిధ కళాకృతులను ప్రదర్శించారు. అవి చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కొరిబిల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఇతర అంశాలపై అవగాహన అవసరమని, దానికి అనుగుణంగానే ఇటువంటి ప్రదర్శనలను కళాశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ దయా మాధురి, అధ్యాపకులు ఎస్ఆర్ జమీర్, యు నాగేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### మత్స్యశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-దేవరాపల్లి :** మండలంలో అక్రమంగా చేపలు చెరువులు నిర్వహిస్తున్న వారు చేపల మేతకు తరలిస్తున్న వ్యర్థ పదార్థాలు పట్టుబడినా కేసు నమోదు చేయని మత్స్యశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని తారువా గ్రామంలోని చేపలు పెంపకానికి వ్యర్థపదార్థాలు తరలిస్తున్న బలోరా వ్యాన్ పట్టుకొని మత్స్యశాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. కాని అధికారులు ఆ వ్యర్థాలను గోయ్యి తీసి పూడ్చి పెట్టి, నిందితులపై రూ.5000 జరినామా విధించి ఎటువంటి కేసు నమోదు చేయకుండా వ్యాన్‌ను, నిందితులను విడిచిపెట్టారని పేర్కొన్నారు. అక్రమ చేపల పెంపకందారుల పట్ల మత్స్యశాఖ అధికారులు తమ దైవభక్తిని చాటుకున్నారని విమర్శించారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.

# డ్రోన్ కెమెరాలతో నేరాలకు చెక్

## జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా

**ప్రజాశక్తి-అనకాపల్లి**

అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణకు, డ్రోన్లతో చెక్ పెట్టాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నుండి డ్రోన్లు ఆపరేటింగు కోసం ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయించారు. వారికి డ్రోన్లు ఆపరేటింగ్‌పై ప్రత్యేక శిక్షణ, మెళకువలు నేర్పించి బుధవారం డ్రోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా, రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి, పండగ, ఇతర సమయాల్లో బందోబస్తుకు డ్రోన్‌లు ఎంతోగానో ఉపయోగపడతాయని తెలిపారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుందన్నారు. ఓపెన్ డ్రింకింగ్, పేకాట, ఈవ్‌టీజ్, మహిళలు, వ్యక్తులను బెదిరించడం, చోరీలకు పాల్పడటం, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడేవారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చని తెలిపారు. ఈ కార్యకమంలో టి. కళ్యాణి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

**గంజాయి అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు**

**దేవరాపల్లి :** ఎంతటి వారైనా గంజాయి అక్రమ రవాణా పాల్పడితే ఉపేక్షించేది లేదని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన సందర్శించారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఆయన స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. డిఎస్‌పి ఎం.శ్రావణి, సీఐ పైడపునాయుడు, ఎస్సై టి.మల్లేశ్వరరావులతో శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సైబర్ నేరాలపై సోషల్ మీడియా ద్వారా, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇటువంటి మోసాలకు ఎవరైనా పాల్పడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. మద్యం బెల్టు షాపులు నిర్వహణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు.



శాంతిభద్రతలపై సమీక్షిస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

# బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సిఐ రమణ

**ప్రజాశక్తి-సబ్బవరం**

మండల కేంద్రంలోని ప్రతిభ విద్యాలయంలో జిల్లా అంతర పాఠశాలల 10వ ప్రతిభ కప్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌ను ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను సీఐ పిన్నింటి రమణ, విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జి.భూషణ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ రమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దృఢ సంకల్పాన్ని పెంపొందించుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ టోర్నమెంట్ 4, 5తేదీలలో జరుగుతాయని, ఈ పోటీలలో 13 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విజేతలకు విన్నర్స్‌కి రూ.20 వేలు, రన్నర్స్‌కి రూ.10 వేలు నగదు బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యాలయం డైరెక్టర్స్ ఆదిరెడ్డి శరత్ తేజ, ఆదిరెడ్డి శ్రీవిష్ణు తేజ, ప్రిన్సిపాల్ కనకమహాలక్ష్మి, పలువురు పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పట్టుబడిన గంజాయితో డిఎస్‌పి శ్రావణి, పోలీసు అధికారులు

# 100 కిలోల గంజాయి పట్టివేత

## ముగ్గురు నిందితుల అరెస్టు

**ప్రజాశక్తి-అనకాపల్లి**

అనకాపల్లి మండలం ఊడేరు జంక్షన్ వద్ద మంగళవారం అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వారి నుంచి 10 లక్షల విలువ చేసే 100 కిలోల గంజాయినిస్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ శ్రావణి పేర్కొన్నారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందస్తు సమాచారంతో ఊడేరు జంక్షన్ వద్ద రూరల్ పోలీసులు వాహన తనిఖీలు చేస్తూ ఉండగా, చోడవరం వైపు నుంచి అనకాపల్లి వస్తున్న కారులో నిందితులు పోలీసులను తప్పించుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే పోలీసులు చుట్టుముట్టగా ప్రధాన ముద్దాయి తప్పించుకు పారిపోయాడు. వి మాడుగుల మండలం వీరవల్లి అగ్రహారానికి చెందిన సుంకర మహేష్ కుమార్, తాటికొండ రాకేష్, జి మాడుగుల మండలం బీరం గ్రామానికి చెందిన ఉల్లి కొండబాబును అరెస్టు చేశారు. వీరు వద్ద నుంచి 100 కిలోల గంజాయి, ఎర్టిగా కారు, ఒక మొబైల్, రూ.850 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కేసును చేదించిన పోలీస్ సిబ్బంది రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై రవి కిరణ్‌లను అభినందించారు.

### ఉపాధి హామీ పనులపై నిరంతర పర్యవేక్షణ : కలెక్టర్

**ప్రజాశక్తి-అనకాపల్లి**

జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఉపాధి పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 6:30 గంటలకు ఉపాధి హామీ సిబ్బంది, ఎపిఓలు, ఈసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫీల్డ్ అసిస్టెంట్లతో పనిచేయించాలని సూచించారు. ఏపిడీలు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను మానిటర్ చేయాలన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టిన సిసి రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణం టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. పాయకరావుపేట, నక్కపల్లి మండలాలు ఉపాధి హామీ పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నాయని, ఇదే విధంగా కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి పూర్ణిమ దేవి, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఎస్ఈపిఆర్ కె వీరన్నాయుడు, హౌసింగ్ పిడి వై శ్రీనివాస్, డిఎఫ్ఓ జి లక్ష్మణ్, సర్వ శిక్ష అభియాన్ ఈఈ, ఇతర అధికారులు, ఎంపిడిఓలు, ఏపివోలు పాల్గొన్నారు.

### 80వ వార్డులో స్క్రీనింగ్ పరీక్షలు

**ప్రజాశక్తి-అనకాపల్లి :** స్థానిక సుంకరమెట్ట శ్రీసత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో బుధవారం జివిఎంసి 80వ వార్డు 23వ సచివాలయం పరిధిలో పల్లపువీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బివిఎస్ జయదీప్ తమ బృందంతో ఇంటింటికీ వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి 80వ వార్డు అధ్యక్షులు బియస్ఎంకె.జోగి నాయుడు, నాయకులు గోవాడ రాజు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, ఏఎన్ఎం నాగజ్యోతి, ఆశా వర్కర్ ఝాన్సీ పాల్గొన్నారు.



స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


దగ్ధమైన పాకల వద్ద బాధిత రైతులు

## పశువుల పాకలు దగ్ధం

### రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం

**ప్రజాశక్తి-కశింకోట :** కశింకోట మండలం పరవాడపాలెం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున పశువులు పాకలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.2 లక్షలు నష్టం జరిగినట్లు బాధితులు పందిరి అప్పారావు, పరవాడ ఆదినారాయణ, పడాల అప్పారావు, భరిణికాల గణేష్ తెలిపారు. కాలిన పశువులు పాకలను గ్రామ సర్పంచ్ బలిజి మంగ ముసిలి నాయుడు పరిశీలించారు. గతంలో కూడా ఇక్కడ పశువులు పాకలు దగ్ధమయ్యాయని సర్పంచ్ తెలిపారు. ఈ సంఘటనను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నేత ఉగ్గిని రమణమూర్తి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు


**ప్రజాశక్తి-దేవరాపల్లి :** మండల కేంద్రం దేవరాపల్లిలో ఉన్న ఎరువుల దుకాణాలను ఎలమంచిలి వ్యవసాయ సహాయక సంచాలకులు బి.ప్రభాకర్ బుధవారం మండల వ్యవసాయాధికారి ఎల్వై కాంతమ్మతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. మన గ్రోమోర్, హేమ రైతు డిపో ఎరువులు, పురుగుల మందుల షాపులను తనిఖీ చేసే రికార్డులను పరిశీలించారు. పురుగు మందులు బాటిళ్ల కాలపరిమితిని పరిశీలించారు. రికార్డులు సక్రమంగా రాస్తున్నారా లేదా తనిఖీ చేశారు. కొనుగోలుదారులకు బిల్లులు ఇస్తున్నది లేనిది ఆరా తీశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## రాము మృతి జర్నలిజానికి తీరని లోటు

**ప్రజాశక్తి-వడ్డాది :** బుచ్చయ్యపేట సీనియర్ పాత్రికేయులు శిరిగిరిశెట్టి రాము మృతి జర్నలిజానికి తీరని లోటు అని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే మాడుగుల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వడ్డాదిలో రాముకి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షుడు దొండా రాంబాబు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు జోగి నాయుడు, చంద్రరావు, స్వామి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపిపి గూనూరు పెదబాబు, గూనూరు మల్లునాయుడు, చోడవరం, మాడుగుల ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బర్నికాన రాజేష్‌కు నివాళి

**ప్రజాశక్తి-సబ్బవరం :** అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు, బర్నికాన సాయినాథరావు చిన్న కుమారుడు రాజేష్ పెద్దకర్మ కార్యక్రమానికి ఎపి రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, వైసీపీ నేత గండి రవికుమార్, జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొల్లి ముత్యాల నాయుడు, రౌతు శ్రీనివాస్, కూటమి నాయకులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకట రమణ, గండి ముత్యాల నాయుడు, బొండా సత్యారావు, రేసుపూడి రమణ, పడాల వెంకట రమణ, ఆకుల గణేష్, ఈపు అప్పలరాజు, కె.రామకృష్ణరాజు, పల్లా కృష్ణ, టి.శేఖర్, యడ్ల నాయుడు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న అయ్యన్నపాత్రుడు, పంచకర్ల తదితరులు

# విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలి

### నోటీసు అందించిన యుటిఎఫ్ నేతలు

**ప్రజాశక్తి-అనకాపల్లి**

విద్యాశాఖ అధికారులు తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అనకాపల్లి విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం అడిషనల్ డైరెక్టర్ రమాజ్యోతికి తమ పోరాట కార్యక్రమ షెడ్యూల్‌ను తెలియపరుస్తూ యుటిఎఫ్ నాయకులు నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనకు పెద్దగా తేడా లేని విధంగా విద్యాశాఖ అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల పాఠశాలల పని వేళలు పెంచారని, ఒక మండలంలో 10 శాతానికి మించి ఉపాధ్యాయులు సెలవులు పెట్టరాదనే ఆంక్షలు పెట్టారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధత పేరుతో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఉపాధ్యాయులను సెలవు రోజుల్లో కూడా పాఠశాలలకు రమ్మనడం విచిత్రంగా ఉందన్నారు. సంక్రాంతి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పాఠశాలల్లో పని చేయాలంటున్నారని, ఒకపక్క విద్యార్థులకు సెలవుల్లో ఏ రకమైన తరగతులు నిర్వహించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ, మళ్లీ అదే విద్యాశాఖ అధికారులు సెలవుల్లో క్లాసులు పెట్టమనడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అపార్ అవును డాడీ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేయాలనే పేరుతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అసంబద్ధ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఈ నెల 11న డిఇఒ కార్యాలయం ఎదుట, 16న రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, సహాధ్యక్షులు రొంగలి అక్కునాయుడు, నాయుడు జిల్లా కార్యదర్శి మాకిరెడ్డిరాజునాయుడు, అనకాపల్లి మండల నాయకులు మామిడి బాబురావు, నాతవరపు సతీష్, నారాయణ, దేవుడు నాయుడు, కరుణ జ్యోతి, సలీం, రవి, కొమోజు సత్యవేణి, బాయిశెట్టి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.


నోటీసు ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

### తాగూర్ ఫార్మా యాజమాన్యంపై

# క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలి

**ప్రజాశక్తి-పరవాడ :** పరవాడ ఫార్మా సిటీలోని తాగూర్ ఫార్మా పరిశ్రమలో గత నెల 26న గ్యాస్ లీకైన ఘటనలో ఇద్దరు కార్మికులు మృతికి 30 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హెచ్ఐవి, ఎఫ్టైటిస్ బి అనుమతులు లేకుండా లామి వుడెన్ ఉత్పత్తి చేసి కార్మికులు ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. విష వాయువులు లీకై ప్రమాదం జరిగితే యాజమాన్యం కారణాలు తెలుపకుండా గోప్యంగా ఉంచిందని మండిపడ్డారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పిసిబి అధికారులు రెగ్యులర్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల అనుమతులు లేని మందులు ఉత్పత్తికి కారణమని పేర్కొన్నారు. ప్రమాదాల విశ్లేషణ, రిస్క్ మేనేజ్మెంట్‌కి ఏర్పాట్లు లేవని, లామి వుడెన్ తయారీపై అధ్యయనం చేయలేదని, ప్రాంగణంలో సేఫ్టీ రిలీఫ్ వాల్వ్‌లు, రియాక్టర్లకు స్క్రబ్బింగ్ సిస్టం, రబ్బర్ డిస్క్ ఆనవాళ్లు, వాయువులు విడుదలైనప్పుడు డిటెక్టర్లు అలారం సిస్టం లేవని తెలిపారు. ఈ లోపాలన్నీ ఉన్నప్పటికీ యాజమాన్యం విషయాన్ని గోప్యంగా ఉంచి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని పేర్కొన్నారు. కార్మిక శాఖ మంత్రి ఘటన స్థలానికి రాకుండా బాధ్యత లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు.

# క్వారీ ప్రమాదంలో కార్మికుడు మృతి

### రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లింపునకు యాజమాన్యం అంగీకారం

**ప్రజాశక్తి-అనకాపల్లి**


సూరిబాబు (ఫైల్‌ఫొటో)

అనకాపల్లి జిల్లా బవులవాడ గ్రామంలో వెంకట శశి స్టోన్ క్రషర్ (సుధాకర్)లో మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో లారీ క్లీనర్‌గా పని చేస్తున్న చోడవరం మండలం దుడ్డుపాలెం గ్రామానికి చెందిన గాలి సూరిబాబు(35) మృతి చెందారు. లారీకి డస్ట్ లోడింగ్ పనులు నిర్వహిస్తున్న పొక్లయెన్ మిషన్ బకెట్ సూరిబాబు తలకు బలంగా తగిలి తీవ్ర గాయాలై మరణించారు. మృతదేహాన్ని స్థానిక ఎన్‌టిఆర్ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ అనకాపల్లి జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం నాయకులు కోన మోహన్ రావు, జి.సూర్యారావు, ఎన్‌వైఎస్ ఎన్.భాస్కర్ మృతుని కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి క్వారీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు క్వారీ, క్రషర్స్‌లో భద్రతా చర్యలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం యాజమాన్య ప్రతినిధులతో నష్టపరిహారం కోసం చర్చలు జరిగాయి. మృతుని కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎన్టీఆర్ ఆసుపత్రిలో శవపంచనామా అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు.

**క్వారీ, క్రషర్లలో ప్రమాదాలను అరికట్టాలి : సిఐటియు**

క్వారీలు, క్రష్టర్లలో ప్రమాదాలను అరికట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకర్రావు, జి.కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనకాపల్లి మండలం బౌలువాడ సుధాకర్ స్టోన్ క్రషర్లో మంగళవారం రాత్రి జెసిబి బకెట్ తగిలిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లు పేర్కొన్నారు. క్వారీల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు మైనింగ్ అధికారులు,, యాజమాన్యాలు సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**ప్రజాశక్తి-కశింకోట :** జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు అనకాపల్లి డిఎస్‌పి ఎం శ్రావణి అన్నారు. రోడ్డు రవాణా, రోడ్ల భవనాల శాఖ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి జాతీయ రహదారిపై ఉన్న జంక్షన్‌లను బుధవారం ఆమె పరిశీలించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే చోట ట్రాఫిక్ సూచనలు, స్టాఫ్ బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జాతీయ రహదారిని అనుకొని ఉన్న ప్రధాన గ్రామాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలోని నూతనగుంట పాలెం, నరసింగబిల్లి, చింతలపాలెం, గొబ్బూరు, గొబ్బూరుపాలెం, తాళ్లపాలెం, పరవాడపాలెం, జమాదులు పాలెం, బయ్యవరం, కసింకోట జంక్షన్‌లను ఆమె పరిశీలించారు. ఆమె వెంట కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎంబీఐ ప్రకాష్, నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి సిబ్బంది ఉన్నారు.

## ఘంటసాలకు ఘన నివాళి

**ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ :** ఘంటసాల 102వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఆర్‌కె బీచ్ రోడ్డులో ఉన్న ఘంటసాల కాంస్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమర గాయకుడు ఘంటసాల విగ్రహ ప్రాంగణంలో వేరొక నిర్మాణం చేపట్టడాన్ని విరమించుకోవాలని ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఈ సందర్భంగా కోరారు. ఘంటసాల పార్క్, ఘంటసాల స్మారక ఓపెన్ ఆడిటోరియం నిర్మించి కళాకారులకు అంకితం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు మహ్మద్ గౌస్, సంస్థ గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, గాయకులు నూకల ప్రభాకర్, కె.రాజేంద్ర ప్రసాద్, బొమ్మిడి సత్యనారాయణ, మధుపాడ రమణి పాల్గొన్నారు.

**ఘంటసాలకు భారతరత్న ప్రకటించాలి**

**అనకాపల్లి :** ప్రముఖ సినీ నేపథ్య గాయకులు కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావుకు భారతరత్న అవార్డు ప్రకటించాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూషణం డిమాండ్ చేశారు. ఘంటసాల జయంతిని పురస్కరించుకుని బుధవారం జివిఎమ్‌సి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు ఘంటసాల పాటల పోటీలు నిర్వహించి ఐదుగురు విజేతలకు కరస్పాండెంట్ జి.రాధిక చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, ఘంటసాల చిత్ర మెడల్స్, బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినకోట నీలేష్ గుప్తా, పట్నాల క్రిష్ణమోహన్, రొబ్బి మల్లేశ్వర రావు పాల్గొన్నారు.

## వరి, చెరుకు పంటల పరిశీలన

**ప్రజాశక్తి-కశింకోట :** మండలంలోని చింతలపాలెం, నూతలగుంటపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు బుధవారం రైతులతో కలిసి పొలాల్లోకి వెళ్లి వరి, చెరుకు పంటలను పరిశీలించారు. వర్షాలకు పడిపోయిన వరి పనలను 5, 6 జతలుగా కట్టలు కట్టి నిలబెట్టాలని, నీటిలో వున్న పనలపై ఉప్పు ద్రావణాన్ని చల్లుకోవాలని, రైతులకు సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త ఎం.రామారావు, వ్యవసాయ అధికారి ఎం స్వప్న, విఎఎలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీలు

**ప్రజాశక్తి-కశింకోట :** మండలంలోని చిన ఏనుగు తుని, త్రిపురువానిపాలెం, తాళ్ళపాలెం సంత, బంగారయ్యపేట గ్రామాల్లోని మినీ అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ అనంతలక్ష్మి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో పిల్లలు సంఖ్య, అక్కడ వసతులను పరిశీలించారు. రికార్డులు, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. ఆమె వెంట సీడీపీఓ ప్రభావతి ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ప్రగడ నాగేశ్వరరావు

**ప్రజాశక్తి-మునగపాక :** రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రగడ నాగేశ్వరరావు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్తు మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, నాయకులు లాలం ప్రసాద్, మద్దాల దొరమ్మ నాయుడు ఉన్నారు.

### రోడ్డు సౌకర్యం, జనన ధ్రువీకరణ పత్రాల జారీ కోసం..

# ఆదివాసీల వినూత్న నిరసన



నినాదాలు చేస్తున్న గిరిజన పెద్దలు, పిల్లలు

**ప్రజాశక్తి-కొత్తకోట:**తమ గ్రామానికి రహదారి సౌకర్యంతో పాటు చిన్నారులకు జనన ధ్రువ పత్రాలు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రావికమతం మండలం చీమలపాడు శివారు కొండ శిఖర గ్రామం నేరేడిబంద గ్రామ ఆదివాసీ గిరిజనులు బుధవారం గ్రామంలో గుర్రాలపై ఎక్కి నిరసన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు కిల్లో సూరిబాబు, పొట్టి దొర, సునీత, ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ, గ్రామంలో సుమారు 15 కుటుంబాలలో 80 మంది జనాభా జీవనం సాగిస్తున్నామన్నారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక చదువుకునే చిన్నారులు సుమారు ఆరు కిలోమీటర్లు దూరంలో కొండల పై రాకపోకలు సాగిస్తూ నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనన ధ్రువ పత్రాలు లేక ప్రభుత్వం నూతనం గా ప్రవేశపెట్టిన అఫార్ నిబంధనలలో తమ చిన్నారులు నమోదు కాలేదని ఆవేదన చెందారు. రహదారి నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతి కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి విశాఖ పర్యటన సందర్భం గా జిల్లాలో ఆదివాసి గిరిజన సమస్య లపై స్పందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవిందరావు డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కోసం ఫారెస్ట్ అనుమతులు కల్పించాలని, చిన్నారులు స్కూలుకి వెళ్లి చదువుకోవాలంటే. గుర్రాలపై రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఉందని పేర్కొన్నా రు. ఈ సమస్యలపై పలుమార్లు నిరసన చేపట్టినా స్పందన లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కిల్లో సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

## విజేతలకు బహుమతుల అందజేత

**ప్రజాశక్తి -నక్కపల్లి:**నక్కపల్లిలో భవిత కేంద్రంలో బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విబిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు, ప్రతిభావంతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు కె.నరేష్, వేమగిరి నూకరాజు మాట్లాడారు. భవిత కేంద్రంలో అంగవైకల్యం పిల్లలకు అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాణి లలిత, కె.గౌరి, ఫిజియోథెరపిస్ట్ అనూష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న జీవన్ రాయ్, నళిని రాయ్

## విద్యార్థులకు అభినందనలు

**ప్రజాశక్తి -కోటవురట్ల:**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా అనకాపల్లిలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో మాకవరపాలెం ఇమ్మానియేలు స్కూల్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు పాల్గొని జిల్లాస్థాయిలో నిర్వహించిన క్యారమ్స్, చదరంగం, రన్నింగ్‌లో ప్రతిభను చాటారు. ఈ మేరకు మంగళవారం జాయింట్ కలెక్టర్ జాహ్నవి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ విద్యా సంస్థల అధినేత బిషప్ జీవన్ రాయ్, డాక్టర్ నళిని రాయ్ గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారం ఇమ్మానుయేలు కళాశాల వద్ద అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని కొనియాడారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తాయని తెలిపారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

## రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాశక్తి -బుచ్చయ్యపేట:**మండలంలో దిబ్బిడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం జంక్షన్ నుండి వాటర్ ట్యాంక్ వరకు ఉపాధి హామీ నిధుల నుండి సిసి రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, మాజీ ఎంపీటీసీ గోన్నాబత్తుల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ చిన్ని పైడిరాజు, సానపతి శ్రీనివాసరావు, పెదిరెడ్ల రాజు, పెదిరెడ్ల మాణిక్యం, అప్పారావు పాల్గొన్నారు.

## యోగాతో మెరుగైన ఆరోగ్యం

**ప్రజాశక్తి-పాడేరు:**యోగాసనాలు ఆచరించ డంతో మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కెజిబి పాఠశాలలో యోగా గురు పతంజిలి శ్రీనివాస్ నిర్వహించిన యోగా శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల మండలాల్లో యోగా శిక్షణ కార్యక్రమాలు ముందుగా నిర్వహిస్తామన్నారు. యోగాతో ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకాన్ని వినియోగించుకోవాలి

**ప్రజాశక్తి- మాడుగుల:**పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుధేవరావు సూచించారు. బుధవారం పోతనపూడి, వీరవిల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర సందర్శన చేసి అనంతరం రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన - పంటల భీమా పథకం పై అవగాహనా కల్పించారు. రబీ సీజన్లో రైతులు పండించే వివిధ పంటలకు తప్పని సరిగా భీమా చేసుకోవాలని, ప్రకృతి వైపరత్యాలు సంభవించినప్పుడు రైతులకు తగిన పరిహారం అందుతుందన్నారు. రైతులు అపరాల పంటలకు ఎకరానికి రూ.300 ఈ నెల 15 తేదీ లోపు, రెండవ పంటకు (రబీ) వరికి ఎకరానికి రూ.630 చొప్పన 31 తేదీ లోపు ఆధార్ కార్డు, 1బి, బ్యాంక్ బుక్, సాగు ధ్రువీకరణ పత్రము తీసుకొని మేసేవా కేంద్రాన్ని లేదా రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంటల భీమా ప్రీమియంను చెల్లించుకొవచ్చునని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరుకొండ భవాని, సాంబమూర్తి రైతుసేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

**గొలుగొండ:**మండలంలోని కొమిర గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సుధారాణి మాట్లాడుతూ, తుపాన్ కారణంగా కురిసిన వర్షాలకు కోసిన వరి పంట తడిసి పోకుండా ఉండేందుకు రెండు శాతం ఉప్పు ద్రావణం పనలు తడిచేటట్లు పిచికారీ చేయాలన్నారు. రబీలో పంట పొలాలకు పంట బీమాను రైతులందరూ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఒ వాసుదేవరావు



అవగాహన కల్పిస్తున్న ఎఒ

# ఉపకార వేతనం కోసం విద్యార్థుల ఎంపిక

**ప్రజాశక్తి- మాడుగుల:**బాలికల ఉన్నత విద్యకు ఆర్థికపరమైన ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ప్రముఖ సంస్థ విప్రో ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, సంతూర్ అందిస్తున్న స్కాలర్‌షిప్‌లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి తెలిపారు. ఎంపికైన 8 మంది విద్యార్థినిలకు ఏడాదికి 24 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తారన్నారు. ఈ విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, బోధనేతర సిబ్బంది అభినందించారు.




ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

## గంజాయి నిందితుల అరెస్టు



నిందితులతో సిఐ

**ప్రజాశక్తి-సబ్బవరం:**పలు గంజాయి కేసుల్లో పరారీ లో ఉన్న నిందితులు ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడినట్లు స్థానిక సీఐ పిన్నింటి రమణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల గొట్టివాడ దగ్గర సోమవారం పట్టుబడ్డ గంజాయి కేసులో ప్రధాన నిందితుడు మజ్జి చంటిబాబు అలియాస్ మళ్ళి చంద్ర పడాల్ అలియాస్ చంటి అలియాస్ మోహన్ బుధవారం విశాఖపట్నం నుండి బస్సులో వస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. 2021 లో గుల్లేపల్లి సమీపంలో బొలారో జీప్‌లో గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్న మరొక నిందితుడు తెరవాడ కృపాసాగర్ బుధవారం పోలీసులకు లొంగిపోయినట్లు సీఐ తెలిపారు. నిందితు లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## పశువులకు వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-ఎస్.రాయవరం:**మండలంలో వేమగిరి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వరంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పశువులకు చూడి పరీక్షలు, పెయ్యలకు నట్టల నివారణ మందులు, పశువులకు సాధారణ చికిత్సలు అందించినట్టు లింగరాజుపాలెం పశు వైద్యాధికారి కె.భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాడి రైతుల అవగాహన సదస్సులో ఏరియా పశువైద్య శాల నక్కపల్లి సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వీర్రాజు మాట్లాడుతూ, దూడ పెయ్యల మరణాలు అరికట్టే పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం సుమారు 50 మందికి మినరల్ మిక్చర్ పాకెట్లు, లివర్ టానిక్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిన అబ్బాయి దొర, మాజీ సర్పంచ్ పోతు రంగారావు, పశు వైద్యాధికారులు పి.భాను బాబు, డి.వంశీ కృష్ణ యాదవ్, ఎస్.సౌజన్య ఎం.వెలంగిరాజు, పశు సంవర్థక సహాయలు ఎం. అవని కుమారి, గోపాలమిత్ర ప్రసాదరావు, ఎస్.ప్రసాదరావు పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న వైద్యులు



మాట్లాడుతున్న ఎస్ఐ రవివర్మ

## డ్రగ్స్‌తో జీవితాలు నాశనం

**ప్రజాశక్తి -రావికమతం:** మాదకద్రవ్యాల మత్తులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రావికమతం ఎస్ఐ రఘువర్మ తెలిపారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సంకల్పం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదువుకొని స్థిరపడాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఉన్నతమైన శిఖరాలకు ఎదిగేందుకుగాను ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ వినియోగం తగ్గించాలని ఆయన కోరారు. ఆటలు శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ప్రశాంతతకు ఉపయోగపడతాయన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సచివాలయానికి వెళ్లే రహదారిలో దుర్గంధం

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో చిన్న బొడ్డేపల్లి గ్రామ సచివాలయానికి వెళ్లే దారిలో మురుగునీటి కాలువల్లో నీరు రోడ్లపై ప్రవహిసుతండటంతో దుర్గంధంగా మారుతోంది.దీంతో ప్రజలు ఈ దుర్గంధానికి ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామ సచివాలయానికి సంబంధించి గ్రామాలు సుమారు 7 వరకు ఉన్నాయి. సచివాలయానికి వచ్చే సిబ్బంది సహ ప్రజలు దుర్గంధానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ప్రస్తుతం గతంలో ఉన్న పంచాయతీ భవనంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన సచివాలయ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తుంది. కాగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న భవనంలోనే అమూల్ పాల కేంద్రం కూడా ఏర్పాటు చేయడం విశేషం. దీంతో సిబ్బంది మరియు ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాన్ని నిర్మాణం చేపట్టి వినియోగంలోకి తీసుకు రావాలని స్థానికులు కోరుకుంటున్నారు.





స్టడీ మెటీరియల్ ఇస్తున్న ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయుల ఉదారత

### -టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సమకూర్చి తమ ఉదారతను చాటుకున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో ఉపాధ్యాయులంతా కలిసి స్టడీ మెటీరియల్ రూపొందించి, తమ ఆర్థిక సహాయంతో పుస్తకాలు ముద్రణ చేయించారు. పాఠశాల హెచ్ఎం నారాయణ రావు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా బుధవారం స్టడీ అవర్స్‌లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం నారాయణ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్టడీ అవర్స్‌లో ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డివి సన్యాసిరావు, జి.మురళి,అప్పారావు, అర్జున అప్పారావు, సూర్యకుమారి పాల్గొన్నారు.



ఇమ్మానుయేలు కాలేజీ నర్సింగ్ విద్యార్థులు

## ఘనంగా స్నాతకోత్సవం

ప్రజాశక్తి -కోటవురట్ల:మాకవరపాలెంలో ఇమ్మానుయేలు కాలేజీ ఆఫ్ నర్సింగ్ మొదటి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల జీవన్ రాయ్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జర్మనీ దేశానికి చెందిన మదర్ సుపీరియర్ క్రిస్టన్ కిల్గాన్, హెలిన షేర్రర్, బిగ్ రెటి హమన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్ నర్సింగ్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచి మానవ సేవ పట్ల ఆసక్తి కనపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 35 రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు

ప్రజాశక్తి-పెదబయలు:రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వ పథకాలు అందించి ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో కొత్తగా మరో 35 రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గలగండ పంచాయతీ సిరసపల్లి గ్రామం వద్ద చిరుధాన్యాలు సేకరణ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ప్రతి గిరిజన గ్రామంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. గిరిజన రైతుల అభివృద్ధికి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సహకారం అందిస్తాయన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సహకారంతో రైతులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు.కలెక్టరేట్ లో స్వచ్ఛంద సంస్థలతో జిల్లా లాభాపేక్ష లేని ఫోరం ఏర్పాటు చేశామని చెప్పారు. గిరిజన ఉత్పత్తులపై ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను ఆయన తిలకించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ .బి.ఎస్ నంద్ మాట్లాడుతూ, జిల్లాలో చిరుధాన్యాల సాగు పెరగాలన్నారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రాణి లలిత తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు కొల్నాటి నాగతరుణ్, మనబాల దిలీప్ కుమార్ నక్కపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.ఈ మేరకు బుధవారం హెచ్ ఎం రాణి లలితతో పాటు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.



విద్యార్థులకు బహుమతిని ఇస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు



మాడుగుల రోడ్డుపై సంచరిస్తున్న కుక్కలు

## శునకాల స్వైర విహారం

ప్రజాశక్తి -మాడుగుల:మేజర్ పంచాయితీ మాడుగుల లో శునకాలు స్వైర్య విహారం చేస్తున్నాయి. గ్రామంలో బస్టాండ్, రాజవీధి, దాసరి వీధి, తుడుమ్ వీధి, కోమటి వీధి, మూడు రోడ్ల జంక్షన్, జగ్గన్నచావిడి తదితర ప్రదేశాల్లో శునకాలు రహదారిపై గుంపు గుంపులు సంచరిస్తున్నాయి. దీంతో వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. చిన్నారులను గాయ పరచిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటి కైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామంలో శునకాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# బాలల సంక్షేమ కార్యక్రమాలపై హర్షం



పిల్లలకు పాలను అందజేస్తున్న సీతారాం

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్:కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వార్షిక మార్గశిర మాసోత్సవాలను పురస్కరించుకుని బాలల హక్కులతో ముడిపడి ఉన్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తుండడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఇటీవల ఈ ఉత్సవాల నిర్వహణపై దేవస్థానం అధికారులతో తమ కమిషన్ జరిపిన సమీక్షల్లో సూచించిన, ప్రతిపాదించిన వివిధ బాలల సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటులో భాగంగా దేవస్థానం అధికారులు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆరు తల్లిపాలు పెట్టే ప్రత్యేక కేంద్రాలు,క్యూ లైన్లలో ఉండే పిల్లలకు వేడి పాలు, బిస్కెట్లు పంపిణీ కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి సీతారాం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ,బాలల హక్కుల పరిరక్షణకై పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నెల రోజులు బాలల హక్కులపై ఉత్సవాలు చేయాలని సూచించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.శోభారాణి, సహాయ కార్య నిర్వహణ అధికారి తిరుమలేశ్వరరావు, ఈఈ రమణ, స్త్రీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## 22న పిఓడబ్ల్యు జిల్లా మహాసభలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) విశాఖ జిల్లా 7 వ మహాసభలను ఈనెల 22న గాజువాకలో నిర్వహిస్తున్నట్లు పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి తెలిపారు. బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, 22న గాజువాకలోని డ్రైవర్స్ కాలనీలో గల ద్రోణంరాజు సత్యనారాయణ కళ్యాణ మండపంలో జెండా ఆవిష్కరణతో సభలు ప్రారంభమవుతాయన్నారు. సభలో బోయ విజయభారతి ఉపన్యాసం ఉంటుందని, స్పెక్ట్ చైర్మన్ గూడూరు సీతామాలక్ష్మి వక్తగా పాల్గొంటారన్నారు. అనంతరం జరుగు సభలో పిఓడబ్ల్యు జాతీయ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఝాన్సీ'ప్రైవేటీకరణ -మహిళల ఉపాధి పై ప్రభావం అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎస్ వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రోహిణిదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

# 15న బెంగళూరులో జాతీయ సదస్సు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:అడ్వకేట్స్ అసోసియే షన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్రా) ఆరవ జాతీయ సదస్సు కర్ణాటకలోని బెంగుళూరులో ఈనెల 15న నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ పేట్రన్, న్యాయవాది సుల్తాన్ అలీ తెలిపారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా ఒక్కొక్క రాష్ట్రంలో తమ సంస్థ జాతీయ సదస్సులను నిర్వహిస్తున్నామని, బెంగళూరులో 9 రాష్ట్రాలకు చెందిన సంస్థ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సుమారు వెయ్యి మంది ప్రతినిధులు సదస్సులో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు నరసింగరావు, ఆశ్రా ఎపి స్టేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇక్బాల్, విశాఖపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, ఆశ్రా జిల్లా సభ్యులు శత్రుఘ్నుడు, జికె కిషోర్, ఈఎస్ఎన్ మూర్తి, నాగరాజు, నరసింహారావు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాది, సంఘం సభ్యులు

## కామత్ హోటళ్లలో తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ:ఇటీవల నగరానికి చెందిన పలువురు లాసన్స్ బే కాలని కామత్ హోటల్లో తీసుకున్న ఆహారం నాణ్యత లేదని చేసిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విశాఖ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీవిజి నందాజి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి జీవి అప్పారావు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నమూనాలను సేకరించి వాటి నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాలకు పంపించారు. అనంతరం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందాజి మాట్లాడుతూ, కామత్ హోటల్లో కొన్న ఆహారం నాణ్యత బాగోలేదని కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినందున తాము తనిఖీకి వచ్చామన్నారు. తాము సేకరించిన ఆహార నమూనాల్లో ఏమైనా కల్తీ లేదా నాణ్యతా లోపంఉంటే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## 6 నుంచి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి హుకుంపేట:-మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల6 తేదీ నుండి జనవరి 8వ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.జయ ప్రకాష్ బుధవారం తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూ సమస్యలతో బాధపడుతున్న గిరిజనులకు సత్వర పరిష్కారం కోసం ఈ సదస్సును ఉపయోగపడతాయని తెలిపారు.